మరణం నను వరించి వస్తే యేమంటాను నేనేమంటాను

పాలుపట్టి జోలపాడి పడుకోమంటాను

లంచం నను భజించి వస్తే యేమంటాను నేనేమంటాను

తిరుమలగిరి హుండిలో చొరపడమంటాను

కామం నను కలవర పెడితే యేమంటాను నేనేమంటాను

అలిగిఉన్న పడుచు జంటతో కలపడమంటాను

క్రోధం నను కవ్విస్తుంటే యేమంటాను నేనేమంటాను

పసచచ్చిన పెడిజాతిలో ఋసలిడమంటాను

లోభం నను ఘులిపిస్తుంటే యేమంటాను నేనేమంటాను

తెగోలికే కవిపలుకుల్లో చొరపడమంటాను

అహంకరమెదురై వస్తే యేమంటాను నేనేమంటాను

నరునివదలి కొండనేత్తిలో స్థిరపడమంటాను

కాలం పులిలా గాండ్రిస్తే యేమంటాను నేనేమంటాను

దిగులెందుకు ఓయి సినారే తెగపడమంటాను



Contributed By: Sadhu Mahender

www.telugulyrics.org